aglasem.com

FOR AP CLASS 10 PREPARATION

AP SSC Model Paper 2027 Telugu (Composite) First Language Paper I - Model Paper 1

EXAM	YEAR	TYPE	SUBJECT
AP Class 10	2027	Sample Paper	Telugu

BLUE PRINT & MODEL PAPERS OF SSC PUBLIC EXAMINATIONS FOR THE ACADEMIC YEAR 2026-27
BY THE DIRECTOR OF GOVERNMENT EXAMINATIONS (SSC BOARD), A.P.

03T

S.S.C. EXAMINATION - First Language

(Composite course - TELUGU)

BLUE PRINT FOR MODEL PAPER - 2026 - 2027

Subject : COMPOSITE TELUGU **Max. Marks :** 70 **Time :** 3 hrs. 15 min.

I. విద్యా సామర్థ్యాలు- భారత్వ పట్టిక

క్ర.సం.	విద్యా సామర్థ్యాలు	మార్కులు	శాతము
1.	అవగాహన	46	64%
2.	సున్నితత్వం	12	18%
3.	సృజనాత్మకత	12	18%
	మొత్తం	**70**	**100%**

II. పాఠ్యభారత్వ పట్టిక / విషయరూప భారత్వ పట్టిక

క్ర.సం.	పాఠ్యాంశాలు / విషయం	మార్కులు	శాతము
1.	పద్యభాగం	20	29%
2.	గద్యభాగం	20	29%
3.	ఉపవాచకం	16	22%
4.	భాషాంశాలు	14	20%
	మొత్తం	**70**	**100%**

III. ప్రశ్నానురూప భారత్వ పట్టిక

క్ర.సం.	ప్రశ్న స్వరూపం	ప్రశ్నల సంఖ్య	మార్కులు	మొత్తం మార్కులు	శాతం
1.	వ్యాసరూప ప్రశ్నలు	5	8	40	57%
2.	లఘు ప్రశ్నలు	4	4	16	23%
3.	అతిలఘు ప్రశ్నలు	7	1	7	10%
4.	లక్ష్యాత్మక ప్రశ్నలు	7	1	7	10%
	మొత్తం	**23**		**70**	**100%**

IV. 10వ తరగతి - ప్రథమభాష - తెలుగు బ్లూప్రింట్ (పరీక్ష పథకం)

క్ర.సం.	పాఠ్యాంశాలు	అవగాహన 46 మార్కులు				సున్నితత్వం 12 మార్కులు		సృజనాత్మకత 12 మార్కులు		మొత్తం 70 మార్కులు			
		వ్యాస	లఘు	అతిలఘు	లక్ష్య	వ్యాస	లఘు	వ్యాస	లఘు	వ్యాస	లఘు	అతిలఘు	లక్ష్య
1.	పద్యం	$(8)^1$	$(4)^1$	-	-	$(8)^1$	-	-	-	$(8)^2$	$(4)^1$	-	-
2.	గద్యం	$(8)^1$	$(4)^1$	-	-	-	-	$(8)^1$	-	$(8)^2$	$(4)^1$	-	-
3.	ఉపవాచకం	$(8)^1$		-	-	-	$(4)^1$	-	$(4)^1$	$(8)^1$	$(4)^2$	-	-
4.	భాషాంశాలు	-	-	$(1)^7$	$(1)^7$			-				$(1)^7$	$(1)^7$
	మొత్తం	**24**	**8**	**7**	**7**	**8**	**4**	**8**	**4**	**40**	**16**	**7**	**7**

గమనిక : బ్రాకెట్ లోపలి అంకె మార్కులను, బయటి సంఖ్య ప్రశ్నలను సూచిస్తాయి.

V. ప్రశ్నానురూప విశ్లేషణ పట్టిక - తెలుగు ప్రథమభాష

క్ర.సం.	విద్యా సామర్థ్యాలు	ప్ర.సం.	ప్రశ్నల రూపం	మార్కులు		ప్రశ్నల స్వభావం
I.	**అవగాహన**	1.	ప్రతిపదార్థం (అంతర్గత ఎంపిక ఉంటుంది.)	8 మా॥	వ్యాసరూపం	పద్య పాఠ్యాంశాల నుండి చుక్క గుర్తు గల పద్యాలను మాత్రమే ★ శతక మాధుర్యం నుండి తప్పనిసరిగా ఒక పద్యం ఇవ్వాలి.
		2. - ప్రశ్నలు	పరిచిత గద్యం	8 మా॥	వ్యాసరూపం	గద్యభాగ పాఠములలోని పేరాలను ఇవ్వాలి. పేరా 7, 8 పంక్తులకు మించరాదు.
		4.	కవిపరిచయం	4 మా॥	లఘురూపం	పద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి. *శతకమాధుర్యం నుండి ఇవ్వరాదు.
		5.	ప్రక్రియ	4 మా॥	లఘురూపం	గద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి.
		8.	విషయాత్మకం (అంతర్గత ఎంపిక ఉంది)	8 మా॥	వ్యాసరూపం	ఉపవాచకంలోని ఏ కాండల నుండి అయినా ఇవ్వవచ్చును. రెండు ప్రశ్నలూ ఒకే కాండ నుండి ఇవ్వరాదు.
		10.	అర్థం రాయడం.	1 మా॥	అతిలఘు రూపం	పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి.
		11.	వ్యుత్పత్త్యర్థం రాయడం.	1 మా॥	అతిలఘు రూపం	పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి.
		12.	పర్యాయపదాలు రాయడం.	1 మా॥	అతిలఘు రూపం	పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి.

క్ర.సం.	విద్యా సామార్థ్యాలు	ప్ర.సం.	ప్రశ్నల రూపం	మార్కులు		ప్రశ్నల స్వభావం
		13.	నానార్థాలు రాయడం.	1 మా॥	అతిలఘు రూపం	పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి.
		14.	వికృతి పదం రాయడం.	1 మా॥	అతిలఘు రూపం	పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి.
		15.	వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి రాయడం.	1 మా॥	అతిలఘు రూపం	పద్య, గద్య పాఠ్యాంశంలోనివి మాత్రమే ఇవ్వాలి.
		16.	సొంతవాక్యం రాయడం.	1 మా॥	అతిలఘు రూపం	పద్య, గద్య పాఠ్యాంశంలోనివి మాత్రమే ఇవ్వాలి.
		17.	అలంకారం గుర్తించడం.	1 మా॥	లక్ష్యాత్మక ప్రశ్న	10 పాఠ్యాంశాలలోని ముఖ్యమైన అలంకారాల్లో ఇవ్వాలి. అలంకారాన్ని గుర్తించి దాని పేరు రాయాలి.
		18.	గణమును గుర్తించి రాయడం.	1 మా॥	లక్ష్యాత్మక ప్రశ్న	మూడక్షరాలు గల పదాన్ని మాత్రమే ఇవ్వాలి.
		19.	సంధి పేరును గుర్తించడం.	1 మా॥	లక్ష్యాత్మకం	పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి.
		20.	సమాసం పేరును గుర్తించడం.	1 మా॥	లక్ష్యాత్మకం	పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి.
		21.	వ్యతిరేకార్థక క్రియను గుర్తించడం.	1 మా॥	లక్ష్యాత్మకం	ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును.
		22,23.	వాక్య రకాలను గుర్తించడం.	2 మా॥	లక్ష్యాత్మకం	పాఠ్యాంశాల ఆధారంగాను మరియు సొంతంగాను ఇవ్వవచ్చును.
II.	**సున్నితత్వం**	3.	ఉపవాచకం కాండల పేర్లు	4 మా॥	వ్యాసరూపం	ఇచ్చిన వాక్యాలు ఏ కాండకు చెందినవో గుర్తించి ఆ కాండల పేర్లు వ్రాయుట.
		7.	విషయాత్మకం (అంతర్గత ఎంపిక ఉంది)	8 మా॥	వ్యాసరూపం	పద్యభాగం పాఠ్యాంశం నుండి సున్నితత్వం ప్రశ్నలు మాత్రమే ఇవ్వాలి.
III.	**సృజనాత్మకత**	6.	ఉపవాచకం పాత్ర స్వభావం	4 మా॥	లఘురూపం	ఉపవాచకం నుండి మాత్రమే ఇవ్వాలి.
		9.	సృజనాత్మక ప్రశ్న (అంతర్గత ఎంపిక ఉంది)	8 మా॥	వ్యాసరూపం	గద్యభాగం పాఠ్యాంశం నుండి మాత్రమే ప్రశ్నలు ఇవ్వాలి. వాటిలో ఒకదానికి మాత్రమే జవాబు వ్రాయాలి. (లేఖ, కరపత్రం, ప్రశ్నావళి, అభినందన పత్రం మొ॥)

గమనిక : 2026 - 27 విద్యాసంవత్సరంలో కొత్తగా సున్నితత్వం అనే సామర్థ్యాన్ని విద్యా సామార్థ్యాలలో PARAKH వారు చేర్చడం జరిగింది. గమనించగలరు.

BLUE PRINT & MODEL PAPERS OF SSC PUBLIC EXAMINATIONS FOR THE ACADEMIC YEAR 2026-27
BY THE DIRECTOR OF GOVERNMENT EXAMINATIONS (SSC BOARD), A.P.

03T

MODEL PAPER-I
TELUGU, Paper - I
COMPOSITE COURSE - FIRST LANGUAGE

సమయం : 3 గం. 15 ని॥ **గరిష్ఠ మార్కులు : 70**

సూచనలు :

1. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
2. ప్రశ్న పత్రం చదువుకోవడానికి 15 ని.లు, జవాబులు రాయడానికి గం॥ 3.00 సమయం ఉంటుంది.
3. ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. భాషాంశాలకు సంబంధించిన జవాబులను వరుసక్రమంలో ఒకేచోట రాయాలి.

విభాగం-I (20 మార్కులు)

1. ఈ కింది పద్యాలలో ఏదైనా ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. **1 × 8 = 8 మా.**

అనుపమ మెట్టివారలకు నందదు ధర్మపథంబు ధాత్రిలో;

విను, పది వేవురందొకఁడు విశ్రుతధర్మపరాయణుండు గ

ల్గునొ కలుగండొ సందియము; గోరి సనాతనధర్మమూఁది యె

వ్వనికిని నీకుఁ బోలె బుధ వత్సల ! యిట్లు చరింపవచ్చునే.

(లేదా)

తెలివి యొకింత లేనియెడ దృప్తుఁడనై కరిభంగి సర్వమున్

దెలిసితి నంచు గర్వితమతిన్ విహరించితిఁ దొల్లియిప్పు డు

జ్జ్వలమతు లైన పండితుల సన్నిధి నించుక బోధశాలినై

తెలియనివాడఁడనై మెలఁగితిం గతమయ్యె నితాంత గర్వమున్

2. కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు వాక్య రూపంలో జవాబులు రాయండి. 4 × 2 = 8 మా.

పరధనాపేక్ష పనికిరాదు అన్నారు అన్నమయ్య. ఈనాడు సమాజంలో ఎందరినో చూస్తున్నాము. సులభ ధనం కావాలి. కష్టం లేకుండా ధనం సంక్రమించాలి. ప్రాణాపాయముంటే ఉండవచ్చుగాక. అయినా కొందరు దోపిడీ మూలంగా సంపాదిస్తున్నారు. ఇది మంచిది కాదు. నిందలపాలు కాకుండా జీవించడం ఉత్తమ లక్షణం. కానీ ఒక్కోసారి మన తప్పిదం లేకున్నా నిందలూ, అనుమానాలు వస్తూంటాయి. అలాంటి వాటికి చోటివ్వకుండా బతకడం ముఖ్యం. ఇది కష్టసాధ్యమే కావచ్చు గాక. కానీ అలవరచుకోవడం అవసరం. సరస జీవనం గడపడం మానవుని మనుగడకు మంచిది. విరసవర్తనం తనకు తన తోటివారికి దుఃఖాన్ని కలిగిస్తుంది. విరసవర్తనాన్ని విడనాడడమే ముఖ్యం.

ప్రశ్నలు :

అ) పరధనాపేక్ష పనికిరాదని ఎవరన్నారు ?

ఆ) కష్టం లేకుండా ఏమి సంక్రమించాలని అనుకుంటున్నారు ?

ఇ) మానవుని మనుగడకు ఏది మంచిది ?

ఈ) పై గద్యం ఆధారంగా ఒక ప్రశ్నను తయారుచేయండి.

3. కింది వాక్యాలను చదవండి. కథానుగుణంగా ఆ వాక్యాలు ఏ కాండకు సంబంధించినవో గుర్తించి, ఆ కాండల పేర్లు రాయండి. 4 × 1 = 4 మా.

అ) రామకథ వాల్మీకి మనసులో నాటుకుపోయింది.

ఆ) శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం కోసం అయోధ్య తనను తాను అలంకరించుకుంది.

ఇ) శ్రీరామ సుగ్రీవులు కిష్కింధలో అగ్నిసాక్షిగా మిత్రులయ్యారు.

ఈ) అగస్త్యుడు యుద్ధభూమిలో శ్రీరామునికి ఆదిత్య హృదయం ఉపదేశించాడు.

aglasem.com For more Question Papers, Sample Papers, Notes & Syllabus visit aglasem.com

విభాగం-II (36 మార్కులు)

అ) కింది లఘు ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి. 3 × 4 = 12 మా.

4. 'ఉమర్ అలీషా' గురించి కవి పరిచయం రాయండి.
5. "వ్యాసం" ప్రక్రియను వివరించండి.
6. మారీచుని పాత్ర స్వభావాన్ని వివరించండి.

ఈ కింది వ్యాసరూప ప్రశ్నలకు 10 వాక్యాలు మించకుండా జవాబులు రాయండి. 3 × 8 = 24 మా.

7. జలియన్ వాలాబాగ్ కాల్పుల సమయంలో భారతీయుల దుస్థితిని తెల్పండి.

(లేదా)

"పరితపిస్తున్న పర్యావరణాన్ని – ప్రకృతిని కాపాడుకోవలసిన తరుణం" ఆసన్నమైనప్పుడు నీవు ఏ చర్యలు చేపడతావు ?

8. వాల్మీకి మహర్షి రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన విధానాన్ని తెల్పండి.

(లేదా)

రామ, సుగ్రీవుల మైత్రి ఎలా ఏర్పడింది ?

9. కష్టాలకు కుంగిపోకుండా, ధైర్యంగా మెలగాలని తెలియజేస్తూ మీ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

మీ ఊరిలో జరిగే నాటక ప్రదర్శనకు ప్రేక్షకులకు ఆహ్వానం పలుకుతూ కరపత్రాన్ని తయారుచేయండి.

విభాగం-III (14 మార్కులు)

అ) కింది అతిలఘు సమాధాన ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు రాయండి. 7 × 1 = 7 మా.

10. ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం తథ్యం. (గీత గీసిన పదానికి అర్థం రాయండి.)
11. అజ్ఞాన అంధకారమును తొలగించువాడు. (అనే వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని రాయండి.)
12. పండితుడు అందరిచే గౌరవింపబడతాడు. (గీత గీసిన పదానికి రెండు పర్యాయపదాలను రాయండి.)
13. దేవతలు అమృతం సేవించారు. (గీత గీసిన పదానికి రెండు నానార్థ పదాలు రాయండి.)
14. మూర్ఖుడు ఎవరి మాటా వినడు. (గీత గీసిన పదానికి సరియైన వికృతి పదం రాయండి.)
15. యుద్ధభూమిలో వీరులు వెన్నుచూపరు. – ఈ వాక్యంలోని జాతీయ పదాన్ని గుర్తించి రాయండి.
16. **సానబట్టు** (ఈ పదాన్ని ఉపయోగించి అర్థవంతమైన సొంతవాక్యం రాయండి.)

aglasem.com For more Question Papers, Sample Papers, Notes & Syllabus visit aglasem.com

ఆ) కింది ప్రశ్నలకు వాటి కింద ఇచ్చిన వాటిలో సరియైన జవాబును సూచించే పదాన్ని గుర్తించి రాయండి. **7 × 1 = 7 మా.**

17. సముద్రపుటలలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

అ) రూపక అలంకారం ఆ) అతిశయోక్తి అలంకారం

ఇ) దృష్టాంత అలంకారం ఈ) వృత్త్యానుప్రాస అలంకారం

18. యూరపు – ఇది ఏ గణమో గుర్తించి రాయండి.

అ) 'జ' గణం ఆ) 'భ' గణం ఇ) 'న' గణం ఈ) 'స' గణం

19. ధీరోత్తములు ఆడిన మాట తప్పరు. – గీత గీసిన పదానికి సమాసం పేరును గుర్తించి రాయండి.

అ) సవర్ణదీర్ఘ సంధి ఆ) గుణ సంధి ఇ) ఆమ్రేడిత సంధి ఈ) ఉత్వ సంధి

20. జననీ జనకులు పూజింపదగినవారు – గీత గీసిన పదానికి సమాసం పేరును గుర్తించి రాయండి.

అ) ద్విగు సమాసం ఆ) ద్వంద్వ సమాసం

ఇ) రూపక సమాసం ఈ) బహువ్రీహి తత్పురుష

21. ఈ కింది వానిలో వ్యతిరేకార్థక క్రియను గుర్తించి రాయండి.

అ) తిని ఆ) తింటూ ఇ) తినక ఈ) తింటే

22. అందరూ బడికి వెళ్ళండి – ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించి రాయండి.

అ) నిషేధార్థక వాక్యం ఆ) విధ్యర్థక వాక్యం

ఇ) అనుమత్యర్థక వాక్యం ఈ) ఆశ్చర్యార్థక వాక్యం

23. సభలో మాట్లాడడానికి భయపడేవాళ్ళు పిరికివాళ్ళా ? – ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించి రాయండి.

అ) ప్రశ్నార్థక వాక్యం ఆ) నిషేదార్థక వాక్యం

ఇ) ఆశీరార్థక వాక్యం ఈ) ఆశ్చర్యార్థక వాక్యం